www.samasamajam.in

# సమ సమాజం

ప్రశ్నించే అక్షరం... ప్రజలకోసం... తెలుగు దిన పత్రిక

తెలంగాణ | మంగళ వారం, 18 అక్టోబర్ 2022 | ఎడిటర్ : గోసుకొండ పృధ్విరాజు | సంపుటి - 07, సంచిక-168 | పేజీలు - 4 వెల రూ. 5/-

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak



3లో

## మోడీకి నోబెల్ బహుమతి ఇవ్వాల్సిందే

మరోమారు కెటిఆర్ విమర్శలతో ట్వీట్

**హైదరాబాద్, అక్టోబర్ 17 (సమ సమాజం):** ప్రధాని నరేంద్ర మోడీపై మంత్రి

# చేనేతల దెబ్బకు మోడీ దిమ్మ తిరగాలి

నేత కార్మికులతో కెటిఆర్ టెలికాన్ఫరెన్స్

**హైదరాబాద్, అక్టోబర్ 17 (సమ సమాజం):** మునుగోడు నియోజకవర్గం పరిధిలోని చేనేత కార్మికులతో టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. చేనేత కార్మికులు ఉప ఎన్నికల్లో ఓటుతో బీజేపీకి బుద్ధి చెప్పాలని సూచించారు. చేనేత వస్త్రాలపై పన్ను వేసిన తొలి ప్రధాని మోదీనే అని తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమ కార్యక్రమాలు మోదీ ప్రభుత్వం రద్దు చేసిందని ధ్వజమెత్తారు. పొదుపు, బీమా పథకం వంటి సంక్షేమ కార్యక్రమాలను బీజేపీ రద్దు చేసిందన్నారు. నేతన్నల భవిష్యత్‌ను బీజేపీ అగమ్యగోచరంగా మారుస్తున్నదని పేర్కొన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం భారీగా బడ్జెట్ ఇచ్చి నేతన్నలను ఆదుకుంటోందని కేటీఆర్ స్పష్టం చేశారు.



## ఏపీకి అమరావతి మాత్రమే ఏకైక రాజధాని

ప్రధాని మోడీ అభిప్రాయం కూడా ఇదే

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టీకరణ

**విజయవాడ, అక్టోబర్ 17 (సమ సమాజం):** మూడు రాజధానుల అజెండగా వెళ్తున్న వైసీపీ ప్రభుత్వానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి షాకిచ్చారు. ఏపీకి అమరావతి మాత్రమే ఏకైక రాజధాని అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.అంతే కాదు అమరావతే రాజధాని అని ప్రధాని మోదీ సైతం తనకు చెప్పారంటూ కిషన్ రెడ్డి వెల్లడించారు. అందుకే అమరావతికి బీజేపీ కట్టుబడి ఉందని అన్నారు. ఎవరు ఎన్ని చెప్పినా, ఎవరు ఏది చేసినా రాజధాని మాత్రం ప్రసక్తే లేదని కిషన్‌రెడ్డి తేల్చి 3లో





3లో

## కోమటిరెడ్డి బ్రదర్స్..కోవర్ట్ బ్రదర్స్

తెలంగాణకు బిజెపి చేసిందేమీ లేదు

మునుగోడులో గెలిచేదీ టిఆర్ఎస్ మాత్రమే

మీడియా సమావేశంలో మాజీమంత్రి కడియం శ్రీహరి

## ఎఐసిసి ఎన్నికల్లో 96శాతం ఓటింగ్

బుధవారం కౌంటింగ్ ఏర్పాట్లు: మిస్త్రీ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 17 (సమ సమాజం):** కాంగ్రెస్ నూతన అధ్యక్షుడి ఎన్నికకు సోమవారం భారీగా పోలింగ్ జరిగింది. 96 శాతం పోలింగ్ నమోదైంది. ఓటింగ్‌కు అర్హులైన 9,915 మందిలో 9,500 మంది కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 22 ఏళ్ల తర్వాత గాంధీయేతర అభ్యర్థులు ఎన్నికల బరిలోకి దిగినప్పటికీ భారీగా పోలింగ్ నమోదు కావడం విశేషం. ఇక అందరిచూపు అక్టోబర్ 19 పైనే..పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం 3లో



## దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల పోలింగ్

ఎఐసిసి కార్యాలయంలో ఓటేసిన సోనియా, ప్రియాంక

ఓటింగ్‌లో పాల్గొన్న పలువురు సీనియర్ నేతలు



**న్యూఢిల్లీ, అక్టోబర్ 17 (సమ సమాజం):** కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా మొదలయ్యింది. ఓటింగ్ అహక్కు ఉన్న ప్రతినిధులు ఆయా రాష్ట్రాల కాంగ్రెస్ కార్యాలయాల్లో ఓటును వినియోగించు కున్నారు. ఢిల్లీలో ఏఐసీసీ కార్యాలయం సహా 3లో



3లో

## బరినుంచి తప్పకున్న మరో ముగ్గురు

ఫలించిన మంత్రి ఎర్రబెల్లి ప్రయత్నం

## మునుగోడు అభివృద్ధి టిఆర్ఎస్‌కే సాధ్యం

బిజెపికి పుట్టగతులు లేకుండా చేయాలి

ప్రచారంలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



**నల్లగొండ, అక్టోబర్ 17 (సమ సమాజం):** అభివృద్ధి నిరోధకుడైన రాజగోపాల్ రెడ్డికి ఉపఎన్నికల్లో డిపాజిట్లు గల్లంతు చేయాలని టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మునుగోడులో నిలిచిపోయిన అభివృద్ధి టీఆర్ఎస్ గెలుపుతోనే ముందుకు సాగుతుందన్నారు. బీజేపీకి పుట్టగతులు లేకుండా చేయాలన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని మర్రిగూడెం మండలంలో మాజీ మంత్రులు మోత్కుపల్లి నర్సింహులు, తాటికొండ రాజయ్యతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎక్కడికిపోయినా ప్రజలు టీఆర్ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. రాజగోపాల్ రెడ్డి రూ.18 వేల 3లో

## మునుగోడు ప్రచారంపై కోమటిరెడ్డి కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, అక్టోబర్ 17 (సమ సమాజం):** మునుగోడు ఉపఎన్నిక ప్రచారంపై కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మునుగోడులో ప్రచారానికి హోంగార్డులు వెళ్లరని..ఎస్పీలే వెళ్తారని ఎద్దేవా చేశారు. వంద కేసులు పెట్టినా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తెస్తానని ఓ వ్యక్తి చెప్పారని..ఇప్పుడు ఆయననే మునుగోడును గెలిపిస్తారని వ్యాఖ్యానించారు. తాను ఎప్పుడు విదేశాలకు వెళ్లేది కేటీఆర్ నే అడగాలని వెంకట్ రెడ్డి అన్నారు. కడియం శ్రీహరి గురించి మాట్లాడే స్థాయి తనదికాదని.. రాజయ్యని అడిగితే చెప్తారని విమర్శించారు. కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలో భాగంగా గాంధీభవన్‌లో ఆయన ఓటేశారు.



## మునుగోడులో ముగిసిన ఉపసంహారణ

బరిలో మొత్తం 47 మంది అభ్యర్థులు

**నల్లగొండ, అక్టోబర్ 17 (సమ సమాజం):** మునుగోడు నామినేషన్ ఉపసంహారణ ప్రక్రియ ముగిసింది. ఉప ఎన్నిక బరిలో మొత్తం 47 మంది అభ్యర్థులు ఉన్నారు. 36 మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. మునుగోడు ఉప ఎన్నిక రాష్ట్రంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు కీలకంగా మారింది. మునుగోడు ఉప ఎన్నికలో విజయం సాధిస్తే, రాబోయే ఎన్నికలపైనా ఆ ప్రభావం తప్పనిసరిగా ఉంటుందని 3లో



3లో

## సిసోడియాను అరెస్ట్ చేసేందుకు కుట్ర

కేంద్రంపై మండిపడ్డ అరవింద్ కేజ్రీవాల్

## జనగామ శ్రీనివాసరెడ్డి ఓటు గల్లంతు

ఆగ్రహం వ్యక్తం చేసిన పొన్నాల లక్ష్మయ్య



**హైదరాబాద్, అక్టోబర్ 17 (సమ సమాజం):** కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నిక పోలింగ్ కొనసాగుతున్నది. రాష్ట్రంలోని 238 ప్రతినిధులు తమ ఓటుహక్కు వినియోగించుకుంటున్నారు. అయితే పోలింగ్ జగురుతున్నవేళ గాంధీభవన్ వద్ద మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య కొంత అసహనం సృష్టించారు. జనగామ జిల్లాకు చెందిన శ్రీనివాస్ రెడ్డిని ఓటు వేయకుండా 3లో

## పోడు పట్టాల విషయంలో నాన్చివేత ధరణి



కెసిఆర్ తీరుపై మండిపడ్డ ఎంపి సోయం

**ఆదిలాబాద్, అక్టోబర్ 17 (సమ సమాజం):** పోడుభూముల సమస్యలను పరిష్కరించడంలో సిఎం కెసిఆర్ పూర్తిగా విఫలమయ్యారని బిజెపి ఎంపీ సోయంబాపురావ్ అన్నారు. అటవీ అధికారులతో వారిపై దాడులు చేయించడం తప్ప సమస్యలను పరిష్కరించి, భూ పట్టాలను అందివ్వడం లేదన్నారు. మాటలు చెప్పి మభ్యపెట్టడం తప్ప కార్యాచారణ ఏదీ అంటూ ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో చట్టబద్ధత లేని గిరిజనులకు ప్రభుత్వ పథకాలు వర్తిస్తున్నాయని, ఆదివాసీ పోరాట యోధుడు కొమురంభీం ఆశయాలు మాత్రం నీరుగారి పోతున్నాయని ఎంపీ సోయంబాపురావ్ అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఆదివాసీలకు న్యాయం చేస్తామని పలు మార్లు వాగ్దానం చేసి మోసం చేస్తున్నారని విమర్శించారు. పోడు భూముల పట్టా విషయంలో నాన్చుడు ధోరణి వ్యవహరిస్తూ ఆదివాసీలపై పోలీసులను ఉసిగొల్పుతున్నారన్నారు. ఆదివాసీలకు అన్యాయం చేయడంలో రాష్ట్ర ముఖ్యమంతి అందరికన్న ముందున్నారన్నారు. దేశ అత్యున్నత పదవిలో ఆదివాసీ ముద్దుబిడ్డ ద్రౌపది ముర్ముకి వ్యతిరేకంగా కేసీఆర్ ఓటు వేసి ఆదివాసుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని ఆరోపించారు.

## మునుగోడు ఉప ఎన్నికపై కంట్రోల్ రూమ్



**నల్లగొండ, అక్టోబర్ 17 (సమ సమాజం):** మునుగోడు ఉప ఎన్నికకు సంబంధించి నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నియమావళిని ఎవరైనా ఉల్లంఘిస్తే ఫోన్ నంబర్ 08682 230198కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఉప ఎన్నిక సందర్భంగా ఎవరైనా డబ్బు, మద్యం పంపిణీ చేసినా, ఇతర ప్రలోభాలకు గురిచేసినా, ఓటు వేయకుండా నిరోధించినా, భయబ్రాంతులకు గురిచేసిన, రాత్రి 10గంటల తరువాత ప్రచారం చేసినా, అనుమతి లేకుండా గోడలపూ రాతలు రాసినా కంట్రోల్ రూంకు ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదు దారుడి వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. మునుగోడు ఉప ఎన్నిక పోలీస్ పరిశీలకులుగా మయాంక్ శ్రీవాత్సవను ఎన్నికల సంఘం నియమించింది. ఎన్నికలకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉంటే సెల్ నంబర్‌కు 7989819963 ఫోన్ చేసి ఆయనకు ఫిర్యాదు చేయవచ్చు.

## ముగిసిన కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలు

ఢిల్లీకి బ్యాలెట్ బాక్సుల తరలింపు



3లో

**న్యూఢిల్లీ, అక్టోబర్ 17 (సమ సమాజం):** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్ష ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. అన్ని రాష్ట్రాల పీసీసీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లలో పార్టీ సభ్యులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఢిల్లీ ఏఐసీసీ కార్యాలయంలో సోనియా, మన్మోహన్, ప్రియాంక గాంధీ, ఖర్గే ఓటు వేశారు. దేశ వ్యాప్తంగా 65 పోలింగ్ బూత్ లలో 9వేల మందికిపైగా సభ్యులు ఓటు వేశారు. భారత్ జోడోయాత్రలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలింగ్ బూత్ లో.. క్యూలో నిల్చొని రాహుల్

# సంపాదకీయం

## అభివృద్ధి గొప్పలతో కళ్లుగప్పలేరు !

ఇరు తెలుగు రాష్ట్రాల్లో పాలన నిరంకుశంగా సాగడం..తామంతా బ్రహ్మాండంగా అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకోవడం సిఎంలు జగన్, కెసిఆర్‌లతో పాటు మంత్రులు, మందీ మార్బలానికి అలవాటు అయ్యింది. తాము చేస్తున్న ప్రకటనలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని కూడా వీరికి అనిపించడం లేదు. నిరంకుశ విధానాలతో కేసుల పెట్టి, బెదిరింపులు చేసి, ఇష్టానుసారం రాజ్యాలు ఏలుతున్న నియంతలుగా మారారు. పథకాల పేరుతో బురిడీలు కొట్టిస్తూ రాష్ట్ర ఖజానాని దివాళా తీయించారు. విభజన జరిగింది కెసిఆర్ కుటుంబం బాగు పడడానికే తప్ప మరోటి కాదని తేలింది. ఒక్క అవకాశం అంటూ ఎపిలో అధికారం చేపట్టిన జగన్ కూడా ఎపిని అప్పులకుప్పను చేసి అభివృద్దిని పక్కన పడేశారు. కనీసం రోడ్లను కూడా బాగు చేయాలేని దుస్థితిలో ఉన్నారు. ఎవరు ఏ కార్యక్రమం చేపట్టినా కేసులు పెట్టడం, పాదయాత్ర చేస్తున్న రైతులను అడ్డుకోవడం పరిపాటిగా మారింది. చీటికిమాటికి సిఐడి అధికారులు ఎంటర్ కావడం కేసులు పెట్టడం, సీఐడీ అధికారులు పదేపదే న్యాయమూర్తులతో చివాట్లు తినాల్సి రావడం సిగ్గుచేటు కాక మరోటి కాదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇప్పుడు అసత్యాలను ప్రచారం చేసి, ప్రత్యర్థులపై దురభి ప్రాయాన్ని కలిగించే పన్నాగానికి తెరలేపుతున్నారు. కులాల మధ్య కుంపట్లు రాజేయడానికి సిద్ధమవు తున్నారు. ప్రభుత్వ చర్యలను ప్రజాస్వామిక పద్ధతిలో తప్పు పట్టినా కేసులు పెట్టి వేధింపులకు గురి చేయడం నిరంకుశ విధానాలకు పరాకష్టగా చూడాలి. చివరకు జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు నియంత తరహాలో ప్రజలను కూడా నిర్బంధించే పరిస్థితి తెచ్చారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఇదే తరహా పాలన సాగుతోంది. తెలంగాణలో, ఎపిలో పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయి. ఈ దుర్మార్గపు పోకడలన్నీ పాలకులకు ఆనందం కలిగిస్తూ ఉండవచ్చు గానీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంతోకాలం చెల్లుబాటు కావు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం ఎలా? అన్న ప్రణాళికులు లేవు. చేస్తున్న అప్పులు ఎలా తీర్చాలా? అన్న చింత లేదు. పథకాలు, పందేరాలు, శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలు తప్ప మరో ధ్యాస కానరావడంలేదు. న్యాయస్థానాలు తప్పుబడుతున్నా లెక్క చేయడం లేదు. రాష్ట్రానికి రాజధాని లేదన్న బాధ లేదు. రాజధాని లేకుండా ఇటువంటి పిచ్చి నిర్ణయం ఎందుకు తీసుకున్నారా అని అనిపిస్తుంది. అయితే రాజకీయ పరమార్థం లేకుండా జగన్‌రెడ్డి ఏ నిర్ణయమూ తీసుకోరని అర్థం చేసుకోవాలి. అమరావతి నుంచి అరసవల్లి వరకు రాజధానికి భూములిచ్చిన రైతులు చేపట్టిన యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తున్నందున ఆ యాత్రను భగ్నం చేయడానికి నిరసన ప్రదర్శనలు చేయించడం తుగ్లక్ చర్య తప్ప మరోటి కాదు. రాజకీయ లబ్ధికోసం మాత్రమే నిర్ణయాలు చేస్తున్న సిఎంలుగా వీరు చరిత్రలో నిలిచిపోతారు. ఇందిరాగాంధీ వంటి బలమైన నాయకురా లినే ఎదిరించి ఓడించిన చరిత్ర దేశప్రజలది. అధికారంలో ఉన్నంతకాలం ఎలా చేసినా సాగుతుంది. రాజకీయాలకు సరికొత్త నిర్వచనం ఇవ్వడమే కాకుండా పాలనాపరంగా ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్న ఎన్టీఆర్÷-ను సైతం గద్దె దింపిన ప్రజలు ఎవరినీ వెనేసుకుని రారు. అవసరం వచ్చినప్పుడు కొరడా ఝులిపిస్తారని గుర్తించడం లేదు. ఆధునిక రాజకీయాల్లో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగాలి. కుట్రు, కుతంత్రాల రాజకీయాలకు కాలం చెల్లిందని గుర్తించాలి. నాడు రగిలించిన కులాల కుంపట్లు ఇప్పటికీ రాజుకుంటూనే ఉన్నాయి. ప్రత్యర్థులను రాజకీయంగా దెబ్బకొట్టాలని అనుకున్నప్పుడల్లా కుల రాజకీయాలను తెరపైకి తేవడమే తప్పు. కులమతాలు, ప్రాంతాలకు అతీతంగా అందరి ఆదరాభిమానాలు చూరగొనగలిగేలా పాలన సాగాలి. కుళ్లు, కుతంత్రాలు, కపటత్వంతో తీసుకునే నిర్ణయాలు, చర్యలు ఎంతో కాలం నిలవవు. .సమాజం పట్ల బాధ్యత ఉండాలి. పాలకుల్లో నిబద్దత మరింత ఎక్కువగా ఉండాలి. ప్రజలను ఎల్లకాలం వంచించాలనుకున్నా కుదరని పని. నిజానికి రాష్ట్రాల అభివృద్ధితో దేశం అభివృద్ధి చెందుతుంది. దేశంలోని గ్రామాలు, రాష్ట్రాల అధికారాలను నిర్వీర్యం చేయడానికి కేంద్రం ప్రయత్నిస్తు న్నదని ఆరోపిస్తున్న కెసిఆర్ తెలంగాణ అభివృద్దిని పూర్తిగా విస్మరించామని గుర్తించడం లేదు. కేంద్రం తరచూ రాజ్యాంగం నిర్వచించిన అధికార పరిధిని ఉల్లంఘిస్తోందని అంటున్న కెసిఆర్ తాను ఏమాత్రం రాజ్యాంగపరంగా నడుచుకుంటున్నానో గుర్తించాలి. ఇది ఎపి సిఎం జగన్‌కు కూడా వర్తిస్తుంది. కేంద్ర కూడా తన పరిధిని విస్తరించే క్రమంలో రాష్ట్రాల అధికారాలను ఆక్రమించాలని చూస్తోంది. ఇది కాంగ్రెస్ హయాంలోనూ జరిగింది. ఇప్పుడు మోదీ హయాంలో నిత్యం జరుగుతోంది. నిజానికి కేంద్ర, రాష్ట్ర సంబంధాలు బలహీనపడ్డాయి. అందుకు కేంద్రంలోని మోడీ సర్కార్ ప్రభుత్వమే కారణమని చెప్పు కోవాలి. రాజ్యకాంక్ష విస్తరణతో రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నారు. జాతీయ విధానాలను తుంగలో తొక్కారు. రాష్ట్రాలన్ని కలిస్తేనే దేశం అవుతుంది. అలాంటి రాష్ట్రాలను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. ప్రతి దానికీ బిచ్చం ఎత్తుకునేలా పరిస్థితి తీసుకుని వచ్చారు. ఇలాంటి దుస్థితి పోవాలంటే పాలకుట్లో నిరంకుశ విధానాలు పోవాలి. అభివృద్ధి కోసం నిరంకుశంగా వ్యవహరించడం వేరు. కేంద్ర ప్రభుత్వం మెజారిటీ ఉన్నందున ప్రతి చర్యను నిర్మోహ మాటంగా అమలు చేస్తున్నది. ఇలా చయడం తగదని కూడా గుర్తించాలి. కేంద్రం రాష్ట్రాలు కలసికట్టుగా ముందుకు సాగితేనే అభివృద్ధి సాధ్యం.

పృద్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

## మంచి నీళ్లే పేరుచెప్పి ఓట్లు అడగాలి

మునుగోడు ప్రచారంలో మంత్రి శ్రీనివాసగౌడ్



**నల్లగొండ, అక్టోబర్ 17 (సమ సమాజం):** మునుగోడుకు సీఎం కేసీఆర్ ఏం చేసిండని ఎన్నికల ప్రచారంలో ప్రశ్నించే వాళ్లకు ఒక్కటే సమాధానం.. మంచి నీళ్లు అని ప్రజలకు చెప్పి ఓట్లు అడగాలని పార్టీ నేతలకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. 70 ఏండ్ల స్వాతంత్ర్యంలో ఫ్లోరోసిస్‌తో బాధపడుతూ.. ఈ ప్రాంతంలో పుట్టడమే శాపంగా భావిస్తున్న ప్రజలకు దాన్నుంచి విముక్తి కలిగించిన ఘనత సీఎం కేసీఆర్ ప్రభుత్వానిదే అని అన్నారు. మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని టీఆర్ఎస్ , సీపీఎం, సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. టీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ కార్యకర్తలు పోలింగ్ రోజు వరకు సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఏ ఒక్క కార్యకర్త కూడా ప్రలోభాలకు లొంగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ఎన్నికల ప్రచారంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, దళిత బంధు వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు స్వామిగౌడ్, బొంగు నగేశ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ వన్ పోస్టులకు కటాఫ్ మార్కులు ఉండవు

టీఎస్పీఎస్సీ కీలక ప్రకటన విడుదల

**హైదరాబాద్, అక్టోబర్ 17 (సమ సమాజం):** గ్రూప్ వన్ పై టీఎస్పీఎస్సీ కీలక ప్రకటన చేసింది. గ్రూప్ వన్ పోస్టులకు కటాఫ్ మార్కులు ఉండవని ప్రకటించింది. మెయిన్స్‌కు షాట్ లిస్ట్ చేయడానికి మాత్రమే ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించడం జరిగిందని అధికారులు వెల్లడించారు. జోన్‌లలో ఉన్న ఖాళీలు, రిజర్వేషన్ల ఆధారంగా నియామకాలు జరుగుతాయని వెల్లడించింది. ఖాళీలను బట్టి ఒక్కో క్యాటగిరిలో ఒక్కో పోస్టుకు 1: 50 చొప్పున మెయిన్స్‌కి క్వాలిఫై చేస్తామని అధికారులు ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన గ్రూప్ వన్ పరీక్షకు 75శాతం మంది అభ్యర్థులు హాజరయ్యా రయ్యారు. 503 పోస్టులకు గాను మొత్తం 3.80 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. గ్రూప్-1 పరీక్ష కోసం రాష్ట్రవ్యాప్తంగా 1019 పరీక్ష కేంద్రాల్ని ఏర్పాటు చేయగా 2,86,051 అభ్యర్థులు హాజరయ్యారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా ప్రభుత్వం గ్రూప్-1 పరీక్షలు నిర్వహించడంతో భారీ సంఖ్యలో అభ్యర్థులు పరీక్ష రాసేందుకు ఆసక్తి చూపించారు.

## పీజీ డెంటల్ ప్రవేశాలకు కటాఫ్ మార్కుల తగ్గింపు

**వరంగల్, అక్టోబర్ 17 (సమ సమాజం):** పీజీ డెంటల్ ప్రవేశాలకు నీట్ కటాఫ్ మార్కులను తగ్గించడంతో అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కాళోజీ ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయం తెలిపింది. ఈ మేరకు విశ్వవిద్యాలయం ఎండీఎస్ కన్వీనర్ కోటా సీట్ల భర్తీకి మరో ప్రకటన విడుదల చేసింది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నీట్ 2022 పీజీ అర్హత కటాఫ్ స్కోరును 25.714 పర్సెంటైల్ తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. ఫలితంగా జనరల్ అభ్యర్థులు 24.286 పర్సెంటైల్(174 మార్కులు), ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ కి 14.286 శాతం పర్సెంటైల్(138 మార్కులు), దివ్యాంగులకు 19.286? పర్సెంటైల్(157 మార్కులు) సాధించిన అభ్యర్థులు అర్హత సాధించారు. కటాఫ్ మార్కులు తగ్గించడంతో అర్హత పొందిన అభ్యర్థులు ఈ నెల 18 వ తేదీ ఉదయం 8 గంటల నుండి 20వ తేదీ సాయింత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించింది. మరింత సమాచారానికి యూనివర్సిటీ వెబ్ సైట్ ను చూడాలని యూనివర్సిటీ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు.

## రాజగోపాల్‌పై టిఆర్ఎస్ విషప్రచారం



హామీలను నెరవేర్చని సిఎం కెసిఆర్
ప్రచారంలో మండిపడ్డ డికె అరుణ

**నల్లగొండ, అక్టోబర్ 17 (సమ సమాజం):** ఓటమి భయంతోనే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై టీఆర్ఎస్ అబద్దపు ప్రచారాలు చేస్తోందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కేసీఆర్ మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటుంబాన్ని అంతం చేయడానికే రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేశారని చెప్పారు. టీఆర్ఎస్ పార్టీ విలువలు లేని రాజకీయాలు చేస్తోందన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామాతోనే మునుగోడు నియోజకవర్గానికి నిధులు వస్తున్నాయని చెప్పారు. నియోజకవర్గం అభివృద్ధి కోసమే రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేశారని, ఆయన రాజీనామాతోనే 'గట్టుప్పల్' ను కేసీఆర్ మండలంగా ప్రకటించారని చెప్పారు. ఉప ఎన్నికలో ఓడిపోతామనే అభద్రతా భావంతో టీఆర్ఎస్ నాయకులందరూ మునుగోడు నియోజకవర్గంలో వాలిపోయారని మండిపడ్డారు. టీఆర్ఎస్ పరిపాలనలో ప్రచారం తప్ప ఏమీ లేదన్నారు. మునుగోడు తీర్పే తెలంగాణకు కీలక మలుపు అని చెప్పారు. మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మండలంలో నిర్వహించిన ఎన్నిక ప్రచారంలో కోమటిరెడ్డి లక్ష్మీతో కలిసి డీకే అరుణ పాల్గొన్నారు. ఇదిలావుంటే టీఆర్ఎస్ ప్రభుత్వం మునుగోడుకు చేసిందేమీ లేదని బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. తాను రాజీనామా చేయకపోతే మునుగోడు గురించి ఎవరూ మాట్లాడేవారే కాదన్నారు. నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఉప ఎన్నిక రావడంతోనే మంత్రులు, ఎమ్మెల్యేలు నియోజకవర్గానికి క్యూ కడుతున్నారని అభిప్రాయపడ్డారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఇతర పార్టీల వారిని బెదిరిస్తూ తమ పార్టీ కండువాలు కప్పుతున్నారని మండిపడ్డారు. మునుగోడులో జరుగుతున్న ధర్మ యుద్ధంలో ధర్మాన్ని గెలిపించాలని రాజగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. మునుగోడు ఉపఎన్నిక ఫలితం వచ్చాక కేసీఆర్ కుటుంబమంతా విమానంలో పారిపోవాల్సిందే అని రాజగోపాల్ రెడ్డి సెటైర్ వేశారు. పింఛన్ రాదేమోనని భయపడి టీఆర్ఎస్ కు ఓటు వేయొద్దని జనానికి సూచించారు. ఈ ధర్మ పోరాటంలో ఓటర్లు ఇచ్చే తీర్పు మీదే మునుగోడు భవిష్యత్ ఆధారపడి ఉంటుందని అన్నారు. ఈ ప్రచారంలో రాజగోపాల్ రెడ్డితో పాటు బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, మర్రిగూడ మండలం ఇంచార్జి కొండ విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.


## ఎంపీ నామా నాగేశ్వర్ రావుకు ఈడీ షాక్

రూ.80 కోట్ల 65 లక్షల ఆస్తుల జప్తు

**హైదరాబాద్, అక్టోబర్ 17 (సమ సమాజం):** టీఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వర్ రావుకు ఈడీ షాక్ ఇచ్చింది. నామా నాగేశ్వరరావు కుటుంబానికి చెందిన రూ.80 కోట్ల 65 లక్షల ఆస్తులను ఈడీ జప్తు చేసింది. హైదరాబాద్, ఖమ్మం, ప్రకాశం జిల్లాల్లోని 28 స్థిరాస్థులను అటాచ్ చేసింది. గతంలో రూ.73 కోట్ల 74 లక్షల కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ.. తాజాగా మరిన్ని ఆస్తులను సీజ్ చేసింది. రుణాల పేరిట మోసం చేసిన కేసులో నామా నాగేశ్వరరావు ఆస్తులు జప్తు చేసినట్లు ఈడీ అధికారులు తెలిపారు. రాంచీ ఎక్స్ ప్రెస్ హైవే పేరిట రుణాలు తీసుకొని దారి మళ్లించారని నామా నాగేశ్వరరావుపై ఆరోపణలు ఉన్నాయి. సుమారు 361 కోట్ల 92 లక్షల రూపాయలను నేరుగా దారి మళ్లించారని ఈడీ నిర్ధారించింది. నామా నాగేశ్వరరావు, నామా సీతయ్య ఆధ్వర్యంలో ఆరు డొల్ల కంపెనీలు ఉన్నట్లు ఈడీ గుర్తించింది.

## కెసిఆర్ వల్లనే బూరకు రాజకీయ గుర్తింపు

ఎంపి బడుగుల లింగయ్య యాదవ్



**హైదరాబాద్, అక్టోబర్ 17 (సమ సమాజం):** మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్ కు సిఎం కెసిఆర్ వల్లే రాజకీయంగా గుర్తింపు వచ్చిందని ఎంపి బడుగుల లింగయ్య యాదవ్ తెలిపారు. టిఆర్ఎస్ వి కార్యాలయం నుంచి లింగయ్య యాదవ్ మాట్లాడారు. 2014, 2019 లో ఎంపిగా బూర నర్సయ్యకు టిఆర్ఎస్ పార్టీ పోటీ చేసే అవకాశం ఇచ్చిందన్నారు. 2019లో ఎంపిగా ఓడిపోయినా బూరకు కెసిఆర్ ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని, తమ కంటే ఎక్కువగా బూర కెసిఆర్ ను కలిశారని, ఇటీవల సిఎం కెసిఆర్ యాదాద్రిలో పర్యటించినప్పుడు బూరకు అన్నింటా ప్రాధాన్యత లభించిందన్నారు. వెనక బడిన వర్గాలకు టిఆర్ఎస్ ప్రాధాన్యత ఇవ్వడం లేదని బూర చేసిన ఆరోపణలు శుద్ధ అబద్ధమని లింగయ్య మండిపడ్డారు. రాజ్యసభ సభ్యులుగా ముగ్గురు బిసిలకు కెసిఆర్ అవకాశం ఇచ్చారని, గొర్లు కాచుకునే తనకు రాజ్యసభ సభ్యుడిగా అవకాశమిచ్చారని, ఇది బిసిలకు గౌరవం లభించినట్టు కాదా? అని ప్రశ్నించారు. ఇన్నేళ్లలో బిసిలకు లభించని గౌరవం ఈ ఎనిమిదేళ్ల కెసిఆర్ పాలనలో లభించిందన్నారు. గురుకులాల సంఖ్య పెంచి కెసిఆర్ బిసిలకు విద్యావకాశాలు పెంచారని, చేతి వృత్తులకు ఆదరణ పెంచింది కెసిఆరేనని, గీత నేతన్నలకు కెసిఆర్ హయాంలో కొత్త పథకాలు వచ్చాయన్నారు. బిజెపి కుట్రలో పావుగా మారి కెసిఆర్ ను విమర్శించొద్దని బూరకు లింగయ్య సూచించారు. బిజెపిలో బూరను ఎవరు పట్టించుకోవడం లేదని, బిజెపిలో బండి సంజయ్ కే దిక్కు లేదని, బూరను ఎవ్వరు పట్టించుకుంటారని లింగయ్య ఎద్దేవా చేశారు. బిసిలు మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా మునుగోడు ప్రజలు టిఆర్ఎస్ వెంటే ఉన్నారని, బిజెపి అహంకారాన్ని ఓడిస్తారని జోస్యం చెప్పారు.

## అధ్యక్ష ఎన్నిక ఓ మలుపు అన్న జానా



**హైదరాబాద్, అక్టోబర్ 17 (సమ సమాజం):** చాలా కాలం తరువాత ఏఐసీసీ అధ్యక్ష పదవికి డెమొక్రటిక్‌గా ఎన్నికలు జరుగుతున్నాయని కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ లో ఇది ఒక మలుపు అని ఆయన పేర్కొన్నారు. ఎన్నిక ప్రశాంతంగా జరుగుతోందన్నారు. ఎన్నిక సందర్భంగా వివాదాలు మాట్లాడడం సరైంది కాదని తాను భావిస్తున్నానని జానారెడ్డి పేర్కొన్నారు. మునుగోడు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి చరిత్ర సృష్టిస్తోందన్నారు. రెండు ప్రభుత్వాలు ఎన్నికపై జవాబు చెప్పాలన్నారు. మునుగోడు ప్రజలు పార్టీలకు అతీతంగా ఓటేస్తారని జానారెడ్డి పేర్కొన్నారు.

## ఎన్నిసార్లు జంప్ చేస్తే అంత లాభం

కండువాలు మార్చడంలోనూ ఆరితేరారు

**నల్లగొండ, అక్టోబర్ 17 (సమ సమాజం):** మునుగోడులో ఎన్నిక దగ్గర పడుతున్నా కొద్దీ అటువారు ఇటు.. ఇటువారు అటు దూకేస్తున్నారు. కండువాలు కప్పుకుంటే ఇంత రేటు అన్న చందంగా పార్టీలు మారుతున్నారు. ఏ పార్టీలో చేరడం అన్నది కాకుండా ఎంత రేటు పలికిందన్నదే ముఖ్యమని అంటున్నారు. నెలరోజుల కింద టీఆర్ఎస్ కు చెందిన నలుగురు సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక సర్పంచ్ బీజేపీలో చేరగా.. ఆదివారం మళ్లీ టీఆర్ఎస్‌లో చేరారు. చండూరు మండలంలోని పలు గ్రామాల సర్పంచులు ఇటీవల రాజగోపాల్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఏమైందో ఏమో గాని ఆదివారం చండూరు జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం సమక్షంలో హైదరాబాద్?లోని మంత్రి జగదీశ్‌రెడ్డి ఇంట్లో టీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇందులో దొనిపాముల సర్పంచ్ తిప్పర్తి దేవేందర్ ముందు కాంగ్రెస్ ?నుంచి గెలుపొంది తర్వాత టీఆర్ఎస్‌లో చేరారు. నెల కింద రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో బీజేపీలోకి రాగా, మళ్లీ ఇప్పుడు టీఆర్ఎస్‌లోకే పోయారు. అలాగే టీఆర్ఎస్‌కు చెందిన గుండ్రపల్లి సర్పంచ్ తీగల సుభాష్, నేర్మట సర్పంచ్ నందికొండ నరసింహ, కస్తాల సర్పంచ్? ద్రౌపదమ్మ, తుమ్మలపల్లి సర్పంచ్ కృపాటి రాములమ్మలు కూడా నెల కింద బీజేపీలో చేరి ఇప్పుడు టీఆర్ఎస్? కండువాలు కప్పుకున్నారు. అధికార పార్టీతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందనే నమ్మకంతో మళ్లీ టీఆర్ఎస్‌లోకి చేరుతున్నట్టు పార్టీ మారిన సర్పంచులు ప్రకటించారు.

## మనవూరు మనబడితో మారుతున్న రూపురేఖలు

మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**మేడ్చల్ మల్కాజ్‌గిరి, అక్టోబర్ 17 (సమ సమాజం):** మన ఊరు-మన బడి' కార్యక్రమంతో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. బోడుప్పల్ లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఎఫ్ఎంసీ టెక్నాలజీస్ ఇండియా లిమిటెడ్ సహకారంతో నూతనంగా నిర్మించిన అదనపు గదులు, ఆర్వో ప్లాంట్, ఫర్నిచర్, డిజిట్ క్లాస్ రూమ్స్‌ను మంత్రి మల్లారెడ్డితో కలిసి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎఫ్ఎంసీ సంస్థ ముందుకు వచ్చి పాఠశాలలో రూ.80 లక్షల విలువైన పలు అభివృద్ధి పనులు చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్నవాళ్లు పేద పిల్లలు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకోవాలని కోరారు.

## మునుగోడులో బిజెపి, టిఆర్ఎస్ అడ్డదారులు

ధనబలంతో గెలిచేందుకు అరాచకాలు
మండిపడ్డ నల్లగోండ కాంగ్రెస్ ఎంపి ఉత్తమ్



**హైదరాబాద్, అక్టోబర్ 17 (సమ సమాజం):** మునుగోడులో టీఆర్ఎస్, బీజేపీ నేతలు గెలుపు కోసం అడ్డదారులు తొక్కుతున్నారని కాంగ్రెస్ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. అధికారం, ధన బలంతో ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బులు, మద్యం బాటిళ్లను విచ్చలవిడిగా పంచుతున్నారని మండిపడ్డారు. మునుగోడు ప్రజలు చాలా చైతన్య వంతులని.. ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. ఓటు అనే ఆయుధంతో అలాంటి వారికి తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. కాంగ్రెస్ కార్యకర్తలను కొనుగోలు చేస్తున్నరు. అధికారం, ధన బలంతో బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్ కార్యకర్తలను కొనుగోలు చేయడంపై ఆ పార్టీ మునుగోడు అభ్యర్థి పాల్వాయి స్రవంతి ఆగ్రహం వ్యక్తం చేశారు. మాట వినని వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ తమ దారికి తెచ్చుకుంటున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి దగ్గర నుంచి మంత్రుల వరకు మునుగోడు ఓటర్లను మభ్యపెట్టేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. కేంద్ర మంత్రులు కూడా మునుగోడులో గ్రామాలను దత్తత తీసుకుంటూ ప్రలోభాలకు తెరతీయడం సరికాదన్నారు.ప్రజలు అన్నీ గమనిస్తున్నారన్నారు. ప్రలోభాలు పెట్టి గెలిచిన నాయకుడు ప్రజలకు ఏం సేవ చేస్తారని ప్రశ్నించారు.

## కార్తీక మాసోత్సవాలుకు ఏర్పాట్లు



**నంద్యాల, అక్టోబర్ 17 (సమ సమాజం):** శ్రీశైల మహా క్షేత్రంలో జరిగే కార్తీక మాసోత్సవాలకు వచ్చే యాత్రికులకు అవసరమైన ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని దేవస్థానం అధికారులను ఈవో లవన్న ఆదేశించారు. ముఖ్యంగా మాసాంతం భక్తులు కార్తీక దీపాలను వెలిగించుకునే సదుపాయాలను ప్రత్యేకంగా పరిశీంచారు. ఆదివారం ఉదయం ఆలయ ప్రధాన విభాగాధిపతులతో కలిసి ఐటీ విభాగం, ఆర్జిత సేవా కౌంటర్లు, క్యూలైన్లు, విరాళాల కేంద్రం, లడ్డూ విక్రయ కేంద్రాలు, అన్నదాన విభాగంతోపాటు శానిటేషన్ తదితర ఏర్పాట్ల పురోగతిని పరిశీలించారు. యాత్రికుల అవసరాలకు అనుగుణంగా వసతి ఏర్పాట్ల కల్పనలో రాజీపడవద్దని ఆయన సూచించారు. ఈవో వెంట డీఈ నర్సింహారెడ్డి, శ్రీశైలప్రభ ఎడిటర్ అనిల్‌కుమార్, ఏఈవో హరిదాసు, సూపరింటెండెంట్ రవికుమార్, జగదీష్‌రెడ్డి, ఇందూధర్ తదితరులు ఉన్నారు.

## బస్సు సమస్యను తీర్చిన మంత్రి సత్యవతి

పోర్లగడ్డ తండాకు మొదటి సారి బస్ సౌకర్యం



**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 17 (సమ సమాజం):** రాష్ట్ర గిరిజనశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ చొరవతో మునుగోడు నియోజకవర్గం సంస్థాన్ నారాయణపురం మండలంలోని పోర్లగడ్డ తండాకు మొదటిసారి బస్సు వచ్చింది. దీంతో గిరిజన ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా పోర్లగడ్డ తండాకు మంత్రి సత్యవతి ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. ఇందులో భాగంగా గడపగడపకు ప్రచారం నిర్వహించి అక్కడి గిరిజన ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నారు. ఈ క్రమంలో గ్రామానికి బస్సు లేక ప్రజలు, కళాశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామంటూ తండా వాసులు మంత్రి ముందు వాపోయారు. స్పందించిన మంత్రి ఆర్టీసీ యాజమాన్యంతో మాట్లాడి తక్షణమే బస్సు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఇబ్రహీంపట్నం నుంచి పోర్లగడ్డ తండా వరకు బస్సును ఏర్పాటు చేయించారు. మొదటి సారి తండాకు బస్సు రావడంతో గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 60ఏండ్ల సమస్యను రెండు రోజుల్లోనే పరిష్కరించిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ అరుణెలిష్, వైస్ ఎంపీపీ రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు కుమార్, వార్డ్ మెంబర్స్ సభవత్ రాజు, మాజీ సర్పంచ్ బిచ్చ నాయక్, తండా ప్రజలు పాల్గొన్నారు.

# సర్పంచ్‌లను అప్పుల ఊబి నుంచి కాపాడాలి

## అవార్డులు తెచ్చేలా చేస్తాన్నా బిల్లులు చెల్లించరా

### ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మండిపాటు

**జగిత్యాల, అక్టోబర్ 17 (సమ సమాజం):** సర్పంచ్‌లు సొంత నిధులతో చేపట్టిన పనలుతో ప్రభుత్వానికి అవార్డులు తెచ్చి పెడుతున్నా.. వారికి మాత్ర బిల్లుల చెల్లింపు జరగడం లేదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. అప్పులు చేసి మరీ గ్రామాలను అభివృద్ధి చేస్తున్న సర్పంచులను అభినందించి, వారిని అక్కున చేర్చుకోకుండా వేధించడం తగదన్నారు. గ్రామాల్లో రైతు వేదికలు, వైకుంఠ దా మాలు, ఇతరాత్ర పనులు చేసిన సర్పంచులకు బిల్లులు రాకపోవడంతో ఒక్కో సర్పంచ్ కనీసం రూ, 10 లక్షల అప్పుల ఊబిలో కూరుకుపోయారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. రైతు వేదికలు నిర్మించాలంటూ ప్రోత్సహించిన కలెక్టర్లు బిల్లులు ఎందుకు ఇప్పించలేక పోతున్నారని ఎమ్మెల్సీ ప్రశ్నించారు. పెండింగ్ బిల్లులపై మంత్రి జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పెండింగ్ బిల్లుల వివరాలు సేకరించి అక్టోబరు 31లోగా బిల్లులు చెల్లించేల చర్యలు చేపట్టాలని కోరారు. మిషన్‌భగీరథ నీరు గ్రామాల్లో ఎవరు తాగడం లేదని అందరూ డబ్బానీరు కొనుగోలు చేసుకుని తాగుతున్నారని మిషన్ భగీరథతో కాంట్రాక్టర్లకు తప్ప ప్రజలకు ప్రయో జనం లేదని విమర్శించారు. మిషన్ భగీరథతో ప్రభుత్వం అప్పుల రాష్ట్రంగా మారిందన్నారు. మిషన్ భగీరథతో పైపుల కంపెనీలకు లాభం జరిం దని దీంతో వేల కోట్ల నష్ట తప్ప ప్రయోజనం లేదని గ్రామాని ఒక వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లయితే ఖర్చు తక్కువతో పాటు ప్రజలకు ప్రయోజనం ఉండేదని వివరించారు. టీఆర్ఎస్ నాయకులు ప్రచార ఆర్భాటాలు మాని గ్రామాల్లో మిషన్ భగీరథ నీటిని పరిశీలించాలని అన్నారు. మంత్రి కేటీఆర్ మనుగోడును ద త్తత తీసుకుంటాను అనడం హాస్యాస్పదమని రాష్ట్రంలోని సమస్యలని ప రిష్కరించాల్సిన బాధ్యత సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌పై ఉంటుందని మంత్రి కేటీఆర్ రాష్ట్ర మొత్తానికి మంత్రి అనే విషయాన్ని మరిచిపోవద్దన్నారు.

# ఏపీకి అమరావతి మాత్రమే ఏకైక రాజధాని

(మొదటి పేజి తరువాయి) చెప్పారు. రాజకీయాల్లో పార్టీల మధ్య పోటీ ఉండడం మంచిదే.. అధికారం కోసం అన్ని పార్టీలు కష్టపడాలి తప్పులేదు.. కానీ కక్షసాధింపు చర్యలు ఉండకూడదని హితవు పలికారు. విశాఖలో తాజా పరిణాలపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఓ వైపు రాజధాని వికేంద్రీకరణకు మద్దతుగా.. మరోవైపు అమరావతే రాజధాని ఉండాలంటూ ఆంధ్రప్రదేశ్‌లో హోరాహోరీ నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి మాత్రమే ఏకైక రాజధాని అంటూ మరోసారి స్పష్టం చేశారు. అమరావతే రాజధాని అని ప్రధాని మోడీ చెప్పారని వెల్లడించారు. అమరావతికి బీజేపీ కట్టుబడి ఉందని.. ఎవరు ఎన్ని చెప్పినా, ఎవరు ఏది చేసినా రాజధాని మారే ప్రసక్తే లేదని స్పష్టంచేశారు. ఏపీలో నెలకొన్న తాజా పరిణామాలపై కిషన్ రెడ్డి స్పందించారు. రాజకీయాల్లో కక్షసాధింపు చర్యలు ఉండకూడదంటూ కిషన్ రెడ్డి హితవు పలికారు. జనసేనాని పవన్ కల్యాణ్ వైజాగ్ పర్యటన సందర్భంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయంపై స్పందించారు. ఇతర రాజకీయ పార్టీ కార్యక్రమం చేస్తున్నప్పుడు.. రెచ్చగొట్టే చర్యలకు పాల్పడకూడదంటూ సూచించారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని.. పార్టీ కార్యక్రమాలను నిర్వహించుకునే హక్కు ప్రతీ రాజకీయ పార్టీకి ఉంటుందని అన్నారు. కాగా.. ఏపీలోని గుంటూరు, ఏలూరు పర్యటనల్లో భాగంగా సోమవారం ఉదయం కిషన్ రెడ్డి విజయవాడకు చేరుకున్నారు. గన్నవరం విమానాశ్రయంలో కిషన్ రెడ్డికి రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు, ఇతర నేతలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మీడియాతో అమరావతి రాజధాని సహా పలు విషయాలపై మాట్లాడారు. ఇదిలాఉంటే.. ఏపీలోని వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం.. మూడు రాజధానులు ఉండాలని పేర్కొంటోంది. దీనిలో భాగంగా రాజధాని వికేంద్రీకరణ కోసం విశాఖ గర్జనను సైతం నిర్వహించింది.

# మోడీకి నోబెల్ బహుమతి ఇవ్వాల్సిందే

(మొదటి పేజి తరువాయి) కేటీఆర్ విమర్శల దాడి కొనసాగిస్తున్నానే ఉన్నారు. తాజాగా మోడీకి ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతి ఇవ్వాలంటూ విమర్శలు గుప్పించారు. కరోనా వ్యాక్సిన్ కనిపెట్టినందుకు మోడీకి నోబెల్ బహుమతికి అర్హులంటూ ఎద్దేవా చేశారు. వ్యాక్సిన్ ఒక్కటే కాదు డీమోనిటైజేషన్, స్విస్ బ్లాక్ మనీ రిటర్న్ చేసినందుకు ఆర్థికశాస్త్రంలో నోబెల్ ఇవ్వాలంటూ ట్వీట్ చేశారు. ప్రధాని మోడీ నోబెల్ బహుమతికి అర్హులు..కానీ ఏ కేటగిరీలో ఉన్నారు. కోవిడ్ వ్యాక్సిన్‌ను కనిపెట్టినందుకు వైద్యంలో నోబెల్ ఇవ్వాలి. డీమోనిటైజేషన్, స్విస్ బ్లాక్ మనీ రిటర్న్ చేసినందుకు ఆర్థిక శాస్త్రంలో నోబెల్ ఇవ్వాలి. రష్యా– ఉక్రెయిన్ యుద్ధాన్ని 6 గంటల పాటు ఆపినందుకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలి. రాడార్ సిద్ధాంతానికి భౌతిక శాస్త్రంలో నోబెల్ ఇవ్వాలి' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# రాజీనామాతో ప్రభుత్వాన్ని మునుగోడుకు రప్పించా

## ప్రచారంలో రాజగోపాల్ రెడ్డి విసుర్లు



**మునుగోడు, అక్టోబర్ 17 (సమ సమాజం):** తన రాజీనామాతో కేసీఆర్ ప్రభుత్వాన్ని మునుగోడుకు రప్పించానని మునుగోడు బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. మునుగోడులో ప్రచారం నిర్వహిస్తున్న ఆయన కేసీఆర్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎంత మొత్తుకున్నా సీఎం కేసీఆర్ మునుగోడుకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, అందుకే రాజీనామా చేశానని స్పష్టం చేశారు. ఇవాళ తనను ఓడించడానికి టీఆర్ఎస్ ప్రభుత్వానికి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు మునుగోడులో మకాం వేశారని మండిపడ్డారు. తాను రాజీనామా చేయకపోతే వాళ్లంతా వచ్చేవాళ్లా అని, మునుగోడుకు ఇన్ని నిధులు మంజూరు అయ్యేవా అని రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. ఇవాళ దేశం మొత్తం మునుగోడు వైపే చూస్తోందని, ఇదంతా తాను రాజీనామా చేయడం వల్లేనని చెప్పారు.

# మునుగోడులో ముగిసిన ఉపసంహరణ

(మొదటి పేజి తరువాయి) అన్ని రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి. ఈ క్రమంలో మునుగోడును సీటును గెలుచుకునేందుకు అన్ని పార్టీలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఇప్పటికే ప్రచారంలో మరింత స్పీడు పెంచాయి. ప్రధాన పార్టీల అభ్యర్థులు హోరా హోరీగా ప్రచారం చేస్తున్నారు. టీఆర్ఎస్ పార్టీ నుండి అభ్యర్థిగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బీజేపీ అభ్యర్థిగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుండి పాల్వాయి స్రవంతి, బీఎస్పీ నుంచి అందోజు శంకరాచారి బరిలో ఉన్నారు. ఇప్పటికే అభ్యర్థులు ఎవరికి వారు సరికొత్త వ్యూహాలతో ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నారు. అయితే పోటీ ఈ ముగ్గురి మధ్యనే ఉండనుంది. లెఫ్ట్ పార్టీలు అధికార టిఆర్ఎస్ మద్దతు ఇస్తున్నాయి.

# దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల పోలింగ్

(మొదటి పేజి తరువాయి) దేశవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 65 పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. ఢిల్లీలోని ఏఐసీసీ హెడ్ క్వార్టర్స్ లో పార్టీ తాత్కాలిక అధ్యక్షురాలు సోనియా గాంధీ, ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా, పి. చిదంబరం, జైరాం రమేష్ తదితరులు ఓటు వేశారు. అధ్యక్ష ఎన్నికలో పార్టీకి చెందిన 9 వేల మంది పీసీసీ డెలిగేట్లు ఓటు హక్కు వినియోగించు కోనున్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ తో పాటు సీడబ్ల్యూసీ సభ్యులు, సీనియర్ నేతలు కలిపి 75 మంది ఏఐసీసీ కార్యాలయంలో ఓటేయనున్నారు. మరో 280 మంది పీసీసీ డెలిగేట్స్ ఢిల్లీ కాంగ్రెస్ ఆఫీసులో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఇక తెలంగాణ రాష్ట్రంలో ఏఐసీసీ అధ్యక్ష ఎన్నికల పోలింగ్ కోసం గాంధీభవన్ లో ఏర్పాట్లు చేశారు. పోలింగ్ ప్రారంభమైన వెంటనే పార్టీ సీనియర్ నేత షబ్బీర్ అలీ తొలి ఓటు వేశారు. అనంతరం జానారెడ్డి, పొన్నాల లక్ష్మయ్య కూడా ఓటు హక్కు వినియోగించు కున్నారు. భారత్ జోడో పాదయాత్రలో ఉన్న రాహుల్ గాంధీ కర్నాటక రాష్ట్రంలోని బళ్లారి జిల్లా సంగనకల్లు క్యాంపులో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలింగ్ బూత్ లో ఓటు వేయనున్నారు. సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. పోలింగ్ పూర్తయ్యాక బ్యాలెట్ బాక్సులకు సీల్ వేసి ఢిల్లీలోని ఏఐసీసీ హెడ్ క్వార్టర్స్ కు తరలించనున్నారు. ఈ నెల 19 పోలైన ఓట్ల లెక్కింపు చేపట్టి, ఫలితాలు ప్రకటిస్తారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవికి శశిథరూర్, మల్లికార్జున ఖర్గే పోటీ చేస్తున్నారు. అయితే పార్టీలో సీనియర్లు చాలా మంది ఖర్గేకే మద్దతు ఇస్తున్నారు. దీంతో ఆయన గెలుపు లాంఛనమేనంటున్నారు నేతలు. ఇద్దరిలో ఎవరు గెలిచినా కలిసి పనిచేస్తామన్నారు. తన భావాజాలంలో ఏమాత్రం తేడా లేదని, పనిచేసే విధానంలోనే తేడా ఉంటుందన్నారు స్పష్టం చేశారు. మల్లికార్జున ఖర్గే సీనియర్ నేత అని పేర్కొన్న ఆయన గెలిస్తే సహజంగానే తాను సహకరిస్తానని శశిథరూర్ పునరుద్ఘాటించారు. 137 ఏళ్ల కాంగ్రెస్ చరిత్రలో అధ్యక్ష ఎన్నికలకు పోలింగ్ జరగడం ఇది ఆరోసారి మాత్రమే. సోనియా, రాహుల్, ప్రియాంక బరిలో లేకపోవడంతో 24 ఏళ్ల తర్వాత గాంధీయేతర కుటుంబాలకు చెందిన వ్యక్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కానున్నారు.

# సిసోడియాను అరెస్ట్ చేసేందుకు కుట్ర

(మొదటి పేజి తరువాయి) **న్యూఢిల్లీ, అక్టోబర్ 17 (సమ సమాజం):** కేంద్ర ప్రభుత్వంపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాను అరెస్ట్ చేసేందుకు కేంద్రం కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. మద్యం పాలసీ కుంభకోణం కేసులో డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా సీబీఐ విచారణను ఎదుర్కొనేందుకు వెళ్తున్న క్రమంలో తన మద్దతుదారులను ఉద్దేశించి ప్రసంగించారు. దీనికి సంబంధించిన ఒక వీడియోను అరవింద్ కేజ్రీవాల్ ట్విట్టర్ వేదికగా షేర్ చేశారు. 'నేను స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ ను అనుసరించే వాడిని. జైలుకు వెళ్లడానికి భయపడను. దేశం కోసం భగత్ సింగ్ కూడా జైలుకు వెళ్లాల్సి వచ్చింది' అంటూ మనీష్ సిసోడియా ఉద్వేగంగా ప్రసంగించారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాపై సీబీఐ అధికారులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. తెలంగాణకు చెందిన వ్యక్తులను ఎందుకు కలిశారని ఆయన్ను ప్రశ్నించినట్టు తెలుస్తోంది. విజయ్ నాయర్ ను ఎందుకు కలిశారు ? మద్యం పాలసీ విధానంలో ఆయనను ఎందుకు భాగస్వామ్యం చేశారు అనే కోణంలో ప్రశ్నిస్తున్నారు. కొత్త మద్యం పాలసీ వల్ల ఢిల్లీ ప్రభుత్వం ఆదాయం పడిపోతుందని మీకు తెలియదా? అలా చేయడం వల్ల ప్రభుత్వంలో ఎవరు లబ్ది పొందుతారనే క్వశ్చన్స్ ను సంధిస్తున్నారు. కొత్త మద్యం పాలసీలో కొద్దిమంది వ్యాపారులనే ఎందుకు ఎంపిక చేశారని మనీష్ సిసోడియాను సీబీఐ అధికారులు ఎంక్వైరీ చేస్తున్నారు. ప్రభుత్వం, వ్యాపారస్తుల మధ్య క్విడ్ ప్రోకో జరిగిందా అంటూ ప్రశ్నిస్తున్నారు. మద్యం పాలసీ రూపకల్పనలో తెలంగాణ వ్యక్తులను కలిశారా అని ప్రశ్నించినట్టు తెలుస్తోంది. విచారణ అనంతరం మద్యం కుంభకోణానికి సంబంధించిన కీలక విషయాలు బయటపడే అవకాశం ఉంది. తెలుగు రాష్ట్రాలకు చెందిన రామచంద్ర పి÷–లళై, శరత్ చంద్ర, రాఘవరెడ్డిని కూడా సీబీఐ అధికారులు విచారిస్తున్నారు.

# బరినుంచి తప్పకున్న మరో ముగ్గురు

(మొదటి పేజి తరువాయి) **నల్లగొండ, అక్టోబర్ 17 (సమ సమాజం):** రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చొరవతో మరో ముగ్గురు అభ్యర్థులు మునుగోడు ఉప ఎన్నిక బరినుంచి తప్పుకున్నారు. ఇప్పటికే పదిమంది ఉద్యమ యువకులతో మాట్లాడి పోటీ నుంచి విరమించుకునేలా చేసిన మంత్రి.. తాజాగా ముగ్గురు అభ్యర్థులను పోటీ నుంచి తప్పుకునేలా చేశారు. వరంగల్ జిల్లా ములుగుకు చెందిన కనకం దేవదాసు, మల్లికార్జున్, ఎర్ర బచ్చల ప్రభుచిత్తం.. ఈ ముగ్గురు మునుగోడు ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్ సూచనల మేరకు ములుగు గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద నాయక్? ఆ ముగ్గురు అభ్యర్థులను మంత్రి వద్దకు తీసుకెళ్లారు. మంత్రి వారితో చర్చించి, స్వచ్ఛందంగా మునుగోడు ఉప ఎన్నిక బరిలో నుంచి తప్పుకునేలా ఒప్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ? 'మేము కొన్ని అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లాం. వాటిని పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి హామీ మేరకు ఎన్నికల బరి నుంచి స్వచ్ఛందంగా తప్పుకుంటున్నాం. నామినేషన్లు ఉపసంహరించుకుటాం. టీఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం పనిచేస్తాం. తెలంగాణ అభివృద్ధి కోసం టీఆర్ఎస్ మాత్రమే పనిచేస్తుందని నమ్ముతున్నాం. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తెలంగాణకు చేసిందేమీ లేదు. రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ అడ్డుపడుతూ.. స్వార్థ రాజకీయాల కోసం ఉప ఎన్నికలు తెచ్చింది' అని అన్నారు. అనంతరం మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ? బీజేపీతో రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమీ లేదు, భవిష్యత్తులో ఒరిగేదేమీ లేదని అన్నారు. మాయమాటలతో ప్రజలను బీజేపీ వంచిస్తోందన్నారు. ఈ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాల్సిన బాధ్యత మునుగోడు ప్రజలపైనే కాకుండా అందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల బరి నుంచి తప్పుకున్న వారిని మంత్రి అభినందించారు. మునుగోడు ఉప ఎన్నిక బరిలో నుంచి నిన్న పది మంది, ఇవాళ ముగ్గురు తప్పుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. త్వరలోనే వారిని సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ వద్దకు తీసుకెళ్లి సమస్యల పరిష్కరిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

# కోమటిరెడ్డి బ్రదర్స్..కోవర్ట్ బ్రదర్స్

(మొదటి పేజి తరువాయి) **హైదరాబాద్, అక్టోబర్ 17 (సమ సమాజం):** మునుగోడులో బీజేపీ ఆటలు సాగవని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ కోవర్టురెడ్డి బ్రదర్స్ అని విమర్శించారు. మునుగోడు ప్రజలు రాజగోపాల్ రెడ్డికి బుద్ధి చెప్పాలన్నారు. ఉపఎన్నికలో టీఆర్ఎస్ గెలుపు ఖాయమని స్పష్టం చేశారు.గత ఎనిమిదేండ్లలో ఆ పార్టీ ప్రజలకు చేసిందేమీ లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. రూ.18 వేల కోట్ల కాంట్రాక్ట్ కోసం కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారని ఆరోపించారు. అసెంబ్లీలోని శాసనసభాపక్ష కార్యాలయంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, పార్టీ నేతలతోకలిసి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అంటేనే బీజేపీకి కక్ష అని శ్రీహరి విమర్శించారు. రాష్ట్రానికి ఆ పార్టీ చేసిందేమీ లేదని, విభజన హామీలను కూడా ఆ పార్టీ నేతృత్వంలోని కేంద్రం ప్రభుత్వం నెరవేర్చడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ పట్ల కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి బాధ్యత లేదా అని ప్రశ్నించారు. బయ్యారంలో ఇనుప ఖనిజం నాణ్యమైనది కాదని కిషన్‌రెడ్డి చెప్పడం సిగ్గుచేటన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కేంద్రం కాలరాస్తున్నదని ÷రైయ్యారు. బీజేపీని ప్రశ్నిస్తే వారిపై ఈడీ, సీబీఐ, ఐటీలను ఉసిగొల్పుతున్నారని చెప్పారు. బీజేపీ అజెండా అంతా కులాల మధ్య కుంపటిపెట్టడమేనని ఆరోపించారు. బీజేపీ పేద, బడుగు, బలహీనవర్గాలకు శత్రువని చెప్పడంలో సందేహం లేదన్నారు. ప్రధాని మోదీ పాలనలో భారతదేశం అన్నిరంగాల్లో అధోగతిపాలైందని కడియం శ్రీహరి అన్నారు. బడుగు, బలహీనవర్గాల జీవితాలు నాశనమయ్యాయని ఆవేదన వ్యక్తంచేశారు. రూపాయి విలువ దారుణంగా పడిపోయిందని, ద్రవ్యోల్బణం పెరిగి ఆర్థిక వృద్ధిరేటు తగ్గుతున్నదని చెప్పారు. ప్రభుత్వ సంస్థలను అమ్ముతున్నారని, కార్పొరేట్ శక్తులకు మాత్రం రూ.12 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేశారని విమర్శించారు. దేశంలో ఆహార కొరత తీవ్రంగా వేధిస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. దీనిపై కేంద్రం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రపంచ ఆకలి సూచీలో భారత్ దిగజారిపోవడం బాధాకరమన్నారు. నేపాల్, శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్థాన్ కంటే మనం దిగువన ఉండటం సిగ్గుచేటన్నారు.

# ముగిసిన కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలు

(మొదటి పేజి తరువాయి) గాంధీ ఓటు వేశారు. ఆయా రాష్ట్రాల్లో రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. బ్యాలెట్ బాక్సులను రాత్రి కల్లా ఢిల్లీ ఏఐసీసీ కార్యాలయానికి తరలిస్తారు. బుధవారం ఓట్ల లెక్కింపు చేసి.. విజేతను ప్రకటిస్తామని కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల అథారిటీ ఛైర్మన్ మధుసూధన్ మిస్త్రీ తెలిపారు. అధ్యక్ష పదవిని చేపట్టేందుకు రాహుల్ ఇష్టపడకపోవడంతో... 24 ఏండ్ల తర్వాత కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగాయి. శశిథరూర్, మల్లికార్జున ఖర్గే పోటీలో నిలిచారు. పారదర్శకంగా ఎన్నికలు ఎలా జరిగాయో.. రాబోయే కొత్త నాయకత్వం కూడా అలాగే ఉంటుందని కాంగ్రెస్ సీనియర్ నేత సల్మాన్ ఖుర్షీద్ అన్నారు. పార్టీని ఎలా ముందుకు తీసుకెళ్లాలో.. నిర్ణయాలు ఎలా అమలు చేయాలో కొత్త నాయకత్వం చూసుకుంటుందన్నారు.

# మునుగోడు అభివృద్ధి టిఆర్‌ఎస్‌కే సాధ్యం

(మొదటి పేజి తరువాయి) కోట్ల కాంట్రాక్టుకు అమ్ముడుపోయాడని చిన్న పిల్లాడిని అడిగినా చెప్తున్నారని వెల్లడించారు. 2014లో టీఆర్ఎస్ గెల్చిన తర్వాతే మునుగోడులో అభివృద్ధి జరిగిందన్నారు. గత ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ ప్రజల మధ్యే ఉన్నానని చెప్పారు. తన దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యకు పరిష్కారం చూపానని తెలిపారు. మరోసారి తనను గెలిపిస్తే మునుగోడు అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్తానన్నారు. అభివృద్ధి చేసుకునే అద్భుత అవకాశం మునుగోడు ప్రజలకు వచ్చిందని మాజీ మంత్రి తాటికొండ రాజయ్య అన్నారు. రాజగోపాల్ రెడ్డి కాంట్రాక్టుల కోసం బీజేపీకి అమ్ముడు పోయారని చెప్పారు. వచ్చిన మంచి అవకాశాన్ని వదులుకోకుండా టీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. రాజగోపాల్ రెడ్డి అనే దొంగ వేల కోట్ల కాంట్రాక్టులు పొంది బీజేపీలోకి పోయాడని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. కోమటిరెడ్డి మోసకారి అని, అబద్దాల కోరని విమర్శించారు. మునుగోడు నియోజకవర్గంలో టీఆర్ఎస్ ప్రభంజనం కనిపిస్తున్నదని చెప్పారు. సీఎం కేసీఆర్‌ను దెబ్బతీయాలని మోదీ కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.

# ఎఐసిసి ఎన్నికల్లో 96శాతం ఓటింగ్



(మొదటి పేజి తరువాయి) మీడియాతో కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ అథారిటీ చైర్మన్ మధుసూదన్ మిస్త్రీ మాట్లాడుతూ, ప్రాథమిక అంచనా ప్రకారం మొత్తం ఓట్లలో 95.78 శాతం పోలింగ్ నమోదైనట్టు చెప్పారు. ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో బుధవారంనాడు కౌంటింగ్ జరుగుతుందన్నారు. పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు కాని, ఫిర్యాదులు కానీ చోటుచేసుకోలేదని చెప్పారు. రెండేళ్ల క్రితమే ఎన్నికల ప్రక్రియ ప్రారంభించి గత ఆరు నెలల్లో వేగవంతం చేశామన్నారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం పూర్తి ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించామన్నారు. అంతర్గత ప్రజాస్వామ్య కలిగిన పార్టీగా కాంగ్రెస్ మరోసారి రుజువు చేసుకుందని చెప్పారు. ఇతర పార్టీలు కూడా కాంగ్రెస్‌ను చూసి నేర్చుకోవచ్చని అన్నారు. సీక్రెట్ బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహించామని, రాహుల్ సహా 50 మంది బళ్లారిలో ఏర్పాటు చేసిన భారత్ జోడో యాత్రా శిబిరంలోని పోలింగ్ బూత్‌లో ఓటు వేశారని చెప్పారు. సీడబ్ల్యూసీ ఎన్నికలపై మధుసూదన్ మిస్త్రీని అడిగినప్పుడు, ఏఐసీసీ మెంబర్లను ఎన్నుకున్న తర్వాత కొత్త అధ్యక్షుడు ప్లీనరీ సమావేశానికి పిలుపునిస్తారని, సీడబ్ల్యూసీ ఎన్నికలు, సీఈసీ మెంబర్లపై నిర్ణయం తీసుకుంటారని చెప్పారు.

# జనగామ శ్రీనివాసరెడ్డి ఓటు గల్లంతు

(మొదటి పేజి తరువాయి) పీఆర్వో అడ్డుకోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. 45 ఏండ్ల కాంగ్రెస్ మనిషికి అవమానం జరిగిందని విరుచుకుపడ్డారు. ఓటరు లిస్టునుంచి శ్రీనివాస్ రెడ్డి పేరును చివరి క్షణంలో ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. అయితే పీఆర్వోతో వాగ్వాదానికి దిగిన పొన్నాలను సీనియర్ నేత జానారెడ్డి సముదాయించి అక్కడినుంచి తీసుకెళ్లారు. అధ్యక్ష ఎన్నికల్లో ఓటేసేందుకు ప్రతి నియోజకవర్గంనుంచి ఇద్దరికి అవకాశం కల్పించారు. ఇందులో భాగంగా జనాగామ నుంచి పొన్నాల లక్ష్మయ్య, చెంచారపు శ్రీనివాస్ రెడ్డికి ఏఐసీసీ ఓటింగ్ కార్డు జారీచేసింది. అయితే గత రాత్రి శ్రీనివాస్ రెడ్డి స్థానంలో కొమ్మూరు ప్రతాప్ రెడ్డి పేరును రాష్ట్ర నాయకత్వం చేర్చింది. దీంతో ఓటు వేయడానికి గాంధీభవన్‌కు వచ్చిన శ్రీనివాస్ రెడ్డిని పీఆర్వో సిబ్బంది అడ్డుకున్నారు. దీనిపై అక్కడే ఉన్న పొన్నాల.. సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. రాత్రికిరాత్రే కొమ్మూరి పేరును ఎలా చేర్చుతారని ప్రశ్నించారు. శ్రీనివాస్ రెడ్డికి ఓటువేసే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కాగా, ప్రస్తుతం శ్రీనివాస్ రెడ్డి, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఇద్దరినీ ఓటేయకుండా పీఆర్వో సిబ్బంది ఆపేశారు.

# నిత్యం విందు భోజనాలే

### మరో పదిరోజులు ఇవే దృశ్యాలు

### మునుగోడులో మనిగితేలుతున్న ప్రజలు

### ప్రచారంలో నేతలు పడరాని పాట్లు

**నల్లగొండ, అక్టోబర్ 17 (సమ సమాజం):** మునుగోడు నియోజకవర్గంలో ఏ పల్లెలో చూసినా మధ్యాహ్నం వేళ గుంపులుగుంపులుగా భోజనాలు చేస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. తోటలు, ఫంక్షన్ హాళ్లలో భోజనాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతీ గ్రామంలో ఒక్కో పార్టీ పక్షాన 25 మందికి తక్కువ కాకుండా ప్రచారంలో ఉంటున్నారు. బయటి నుంచి వచ్చిన నేతలు, గ్రామస్థాయి నేతలు కలిసి ప్రచారం చేస్తున్నారు. కష్టపడిన వారికి మధ్యాహ్నం వేళ కడుపునిండా తిండి పెట్టాలి, ఏమాత్రం ఇబ్బంది వచ్చినా వారు స్వగ్రామాలకు వెళ్లే అవకాశం ఉండడంతో ఆ మేరకు ఏర్పాట్లను పార్టీ పెద్దలు నిత్యం పర్యవేక్షిస్తున్నారు. ఉదయం ఊరంతా కలియతిరుగుతున్న నేతలు రాత్రివేళ అలసట తీర్చుకుని మరుసటి రోజుకు సిద్ధమయ్యేందుకు మద్యంతో ప్రతీరోజు రాత్రి విందు ఇస్తున్నారు. దీంతో పండగ వాతావారణం నెలకొంటోంది. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న కార్యక్రమాలతో మునుగోడు ఓటర్లు టీఆర్ఎస్ అభ్యర్థికి బ్రహ్మరథం పట్టనున్నారని రాష్ట్రమంత్రులు తమప్రచారంలో చెబుతున్నారు. భారీ మెజార్టీతో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయం ఖాయమని అంటున్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా నాంపల్లిలోని పలు వార్డులలో పాదయాత్ర, ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. దేశంలోనే ఆదర్శవంత మైన పాలన అందిస్తున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమని తెలిపారు. 24 గంటల కరెంట్, మిషన్ భగీరథ, ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు, ఉద్యోగాల భర్తీ, ఉపాధి అవకాశాలు దేశంలో మరెక్కడా లేదని తెలంగాణలోనే విజయవంతంగా అమలవుతున్నాయని అన్నారు. సీఎం కేసీఆర్ గడిచిన ఎనిమిది సంవత్సరాలలో సబ్బండ వర్గాలకు మేలుచేసే కార్యక్రమాలు చేశారని చెప్పార. వారి ఆత్మగౌరవాలను పెంపొందించారని స్పష్టం చేశారు. రాజగోపాల్ రెడ్డి కాంట్రాక్టుల పని కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారని ఆరోపించారు. మునుగోడు ఉపఎన్నిక ప్రచారానికి మరో పదిరోజులు మాత్రమే మిగిలి ఉండడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను చుట్టేసేందుకు ఆరాటపడుతున్నారు. ఎండ, వానలను లెక్కచేయకుండా గ్రామాలకు చేరుకుంటున్నారు. ఓటర్లను ఆకర్షించేందుకు ప్రచారంలో అభ్యర్థులు రకరకాల విన్యాసాలు చేస్తున్నారు. టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని వెంట పెట్టుకుని మంత్రి జగదీష్‌రెడ్డి ఊరూరా ప్రచారం చేస్తున్నారు. కీలక పనులు ఉన్న సమయంలో మంత్రి ప్రచారం నుంచి దూరంగా ఉంటున్నారు. చేరికలు, వలసల నివారణ, నియోజకవర్గ వ్యాప్తంగా పనులను సమన్వయం చేసే అంశాలను మరోవైపు మంత్రి పర్యవేక్షిస్తున్నారు. ప్రతీ ఎంపీటీసీ పరిధిలో ఎమ్మెల్యే లేదా మంత్రికి బాధ్యతలు ఇవ్వగా, వారు వారి అనుచరు లు 25 మందికి తగ్గకుండా వచ్చి స్థానికంగా మకాం వేశారు. వీరు ప్రతీరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు వారి పరిధిలోని ఓటర్లను కలిసి సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు, మునుగోడు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తున్నారు. మరోవైపు గ్రామాల్లో సామాజికవర్గాల వారీగా రాత్రివేళ ప్రత్యేకంగా సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. అభ్యర్థి గ్రామాల్లోకి వచ్చినసందర్భంలోనే స్థానికంగా చేరికల చేపడుతున్నారు. ఇకపోతే బిజెపి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేకంగా అందరినీ ఆకర్షించేలా రూపొందించిన పువ్వుగుర్తు తన వెనుక కనిపించేలా ప్రచారంలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నోటిఫికేషన్ వెలువడడానికి ముందే వ్యూహాత్మకంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పర్యటించిన రాజగోపాల్‌రెడ్డి చేరికల అంశాన్ని పూర్తిచేయడంతో పాటు స్థానిక నేతలకు టచ్‌లోకి వెళ్లారు. నామినేషన్ల కార్యక్రమం ముగియడంతో పూర్తిగా ప్రచారానికి సమయం కేటాయిస్తున్నారు. తనతో పాటు బీజేపీ ఎమ్మెల్యేలు, కీలక నేతలను ప్రచారానికి తీసుకెళు న్నారు. మండలాల వారీగా బాధ్యతలు తీసుకున్న బీజేపీ నేతలు పూర్తిస్థాయిలో ఇంకా గ్రామాలకు చేరుకోవాల్సి ఉంది. మునుగోడు క్యాంపు కార్యాలయం కేంద్రంగా చేరికలు, సామాజికవర్గ సమావేశాలను రాజగోపాల్‌రెడ్డి నిర్వహిస్తున్నారు. అధికార పక్షం చేసే ప్రకటనలు, ఆరోపణలకు ఖండనలు ఎప్పటికప్పుడు అందించేందుకు ఓ ప్రత్యేక యంత్రాంగాన్ని రాజగోపాల్‌రెడ్డి ఏర్పాటు చేసుకున్నారు. ఇకపోతే కాంగ్రెస్ అభ్యర్థి స్రవంతి వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. ప్రతీ ఇంటికి గాజులు, బొట్టు ఉన్న ప్యాకెట్‌ను అందజేస్తున్నారు. ఓటు బ్యాంకు బలంగా ఉన్న గిరిజన ప్రాంతాలు, ఇతర గ్రామా ల్లో ఆమె స్వయంగా మహిళా ఓటర్లకు గాజులు తొడుగుతూ అందరిని ఆకర్షిస్తున్నారు. మరోవైపు విద్యార్థి సంఘం నేతలు పా దాభివందనం కార్యక్రమాన్ని చేపట్టారు. బూత్‌ల వారీగా స్థానిక నేతలతో కమిటీలు ఏర్పాటు చేశారు. వీరికి పీసీసీ నుంచి సమన్వయకర్తలను నియమించారు. ఓవైపు అభ్యర్థి, మరోవైపు బూత్‌స్థాయి నేతలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.

